


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 206 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 28 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### జనవరి 7న శ్రీవారి ఆలయంలో

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



10 నుంచి 19వ తేదీ వరకు

పది రోజుల వైకుంఠ ఏకాదశి

నిన్న స్వామివారిని 59,564మంది భక్తులు దర్శించుకోగా 24,905 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

తిరుమల : తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 7 న మంగళవారం మిగతా..2లో

## రూ.79 వేలు దాటిన బంగారం..



దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది.

అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో మిగతా..2లో

## తెలంగాణను వణికిస్తున్న పులులు



ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

ఎప్పుడు ఎక్కడి నుంచి పులులు దాడి చేస్తాయో తెలియక ప్రజలు భయంతో అల్లాడిపోతున్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్రాన్ని పులులు వణికిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుంచి పులులు దాడి చేస్తాయో తెలియక ప్రజలు భయంతో అల్లాడిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని మరింత దారుణంగా ఉంది. మిగతా..2లో

## భూముల ధరల పెంపు వాయిదా



2

- జనవరి 1 నుంచి పెంపు లేనట్టే!
- ఈనెల 30న కీలక సమావేశం
- అన్నీ చర్చించాకే నిర్ణయం: మంత్రి అనగాని

అమరావతి : రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న నిర్ణయంపై సర్కారు పునరాలోచనలో పడింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరలను పెంచాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసింది. అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లలో అనేకసార్లు భూముల మార్కెట్ ధరలను పెంచారు. దీని వల్ల ప్రజలు, సామాన్యులపై ఎనలేని భారం పడింది.

### మన్మోహన్ సింగ్ భావజాలం

# శాశ్వతంగా నిలిచి ఉంటుంది..

- మన్మోహన్ సింగ్ మంచి రాజకీయ నాయకుడని ఆయనపై సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు.
- పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పించారు.
- దేశం కోసం మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా శ్రమించారన్నారు.
- మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త అని అభివర్ణించారు.
- మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా నిలిచి ఉంటుందని చంద్రబాబు స్పష్టం




న్యూఢిల్లీ, డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు విలేకర్లతో మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త అని అభివర్ణించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన దశ, దిశ చూపారని గుర్తు చేశారు. దేశం కోసం మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా శ్రమించారన్నారు. ఆయన సేవలను ఈ దేశం ఎన్నటికీ మరవదని తెలిపారు. మిగతా..2లో

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

## కన్నుమూత



- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు.

## ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి



- విద్యుత్ చార్జీలు పెంచారంటూ ధర్నాలు చేస్తున్న వైసీపీ నేతలు
- జగన్ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్న మంత్రి నిమ్మల
- తానే చార్జీలు పెంచి తానే ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అంటూ విమర్శలు

జగన్ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ మృతి..

## తెలుగు ప్రముఖులు సంతాపం




అమరావతి : ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, భారతదేశ 14వ ప్రధాన మంత్రి మహ్మోహన్ సింగ్ వృద్ధాప్య సమస్యలతో ఢిల్లీ ఎయిమ్స్‌లో మృతిచెందిన సంగతి తెలిసిందే. గురువారం సాయంత్రం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఎయిమ్స్‌కు తరలించారు. కాగా, చికిత్సపొందుతూ గురువారం రాత్రి సమయంలో ఆయన మృతిచెందారు. ఢిల్లీ ఎయిమ్స్ నుంచి మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని ఆయన అధికారిక నివాసం మోతిలాల్ నెహ్రూ మార్గ్-3కి తరలించారు. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో శనివారం నిర్వహించనున్నారు. మాజీ ప్రధాని మృతితో దేశం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. నిస్వార్థ సేవలు అందించిన ఓ మహనీయుడిని దేశం కోల్పోయిందంటూ పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. గవర్నర్ సంతాపం.. మాజీ ప్రధాని మన్మోహన్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థిక సంస్కరణల రూపశిల్పిని దేశం కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆర్థిక సంస్కరణలతో ప్రపంచవ్యాప్త గుర్తింపును ఆయన సొంతం చేసుకున్నారని గవర్నర్ కొనియాడారు. మన్మోహన్ కుటుంబ సభ్యులకు గవర్నర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీఎం చంద్రబాబు..

మహనీయుడిని దేశం కోల్పోయిందంటూ పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం

దేశ ఆర్థిక వ్యవస్థకు విప్లవాత్మక సంస్కరణలతో ఆద్యం పోసిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు.

సీఎం చంద్రబాబు.. మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం

### కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను

## పెంచుకుంటూ పోతోందన్న రోజా



2లో

పెంచిన ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య

ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని విమర్శ

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ ఈరోజు నిరసన బాట పట్టిన సంగతి తెలిసిందే.

## బొత్స సత్యనారాయణ కాళ్లను ఒక మంత్రి మొక్కారా?

- ఉత్తరాంధ్రలో ఇలాంటి ఘటనే జరిగిందన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది.
- తమది రాజకీయాలకు అతీతమైన బంధమని చెప్పినట్లుగా ఒక ప్రచారం
- చూసి తెలుగు తమ్ముళ్లు రగిలిపోతున్నారని పెద్ద ఎత్తున దుమారం



రాజకీయాల్లో మాట నెగ్గాలంటే అధికారం ఉండాలి. అధికారం ఉంటేనే అన్నది చెల్లుతుంది.. ఎవరైనా చెప్పిన మాట వింటారు. అలాంటిది ప్రతిపక్షంలో ఉన్న నాయకుడి

## వైఎస్ జగన్‌కు ఊహించని షాక్



2

రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తానని ప్రకటించారు.

రానున్న రోజుల్లో సామాజిక అసమానతలు, సమాజంలో రుగ్మతలను రూపు మాపేందుకు కృషి చేస్తానని

తాజాగా ఐఏఎస్ మాజీ అధికారి ఇంతియాజ్ అహ్మద్ కీలక నిర్ణయం

అమరావతి, డిసెంబర్ 27: వైసీపీకి వరుసగా షాక్ మీద షాక్‌లు తగులుతోన్నాయి. తాజాగా ఐఏఎస్ మాజీ అధికారి ఇంతియాజ్ అహ్మద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీని వీడుతోన్నట్లు ఆయన ప్రకటించారు. శుక్రవారం అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తానని ప్రకటించారు. ప్రజా సేవ కోసమే తాను ఐఏఎస్ నుంచి వీఆర్ఎస్ తీసుకుని.. రాజకీయాల్లోకి వచ్చానని గుర్తు చేశారు. గత కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానన్నారు.

### కాలవలో పడిన బస్సు..

## 8 మంది మృతి




- మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు.
- వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

పంజాబ్, డిసెంబర్ 27: పంజాబ్‌లోని బఠిండాలో వంతెన రెయిలింగ్‌ను ఢీ కొని.. బస్సు కాల్వలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది ప్రయాణికులు మరణించారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. బఠిండాలోని షాహిద్ బాయ్ మాన్ సింగ్ సివిల్ ఆసుపత్రిలో వారంతా చికిత్స పొందుతున్నారని మిగతా..2లో

## మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రపతి ముర్ము నివాళి

- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళు లర్పించారు.
- మరోవైపు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ కూడా మన్మోహన్‌కు నివాళు లర్పించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళు లర్పించారు. మన్మోహన్ నివాసానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ము.. అక్కడ మాజీ ప్రధాని పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

2లో ఆర్థిక సంస్కరణల రూపకర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు




## వైసీపీకి మరో గట్టి దెబ్బ

కర్నూలు ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ రాజీనామా

ఇక రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటన

జగన్ నాయకత్వంలోని వైసీపీ నుంచి మరో నేత బయటికి వచ్చారు. మాజీ ఐఏఎస్ అధికారి, కర్నూలు వైసీపీ ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ఇవాళ ప్రకటించారు. ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు.

## జనవరి 7న శ్రీవారి ఆలయంలో

# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మొదటి పేజి తరువాయి

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు పది రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాల సందర్భంగా జనవరి 7వ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని టీటీడీ ఆలయ అధికారులు వివరించారు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వెల్లడించారు. ఈ సమయంలో స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి , శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని తెలిపారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో ఒకరోజు ముందుగా 6వ తేదీన సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదన్నారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల వల్ల అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు . నిన్న స్వామివారిని 59,564మంది భక్తులు దర్శించుకోగా 24,905 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.18 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

మొదటి పేజి తరువాయి

13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు. 1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంస్కరణలతో (ఎల్.పి.జి) దేశ పురోగతికి బాటలు పరిచారు. 1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్ మన్ అవార్డు వరించింది. మన్మోహన్ యూజీసీ చైర్మన్ గానూ వ్యవహరించారు. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. ఆయనకు 1987లో పద్మవిభూషణ్ ప్రదానం చేశారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు. మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను

# పెంచుకుంటూ పోతోందన్న రోజా

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ... ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుకుంటూ పోతుంటే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అడిగారు. పెంచిన ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారని రోజా విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే ఒప్పుకోబోమన్న పవన్... ఈరోజు ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు నిలదీయలేకపోతున్నారని అన్నారు.

# రూ.79 వేలు దాటిన బంగారం..

మొదటి పేజి తరువాయి

ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.350 పెరిగి రూ.78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ.900 వృద్ధి చెంది రూ.91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ.3,550 వృద్ధి చెందింది. నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ.85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ.85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ.56 క్షీణించి రూ.76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ కిలో ధర రూ.27 పతనమై రూ.89,609లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ గోల్డ్ ధర 13.70 డాలర్లు పడిపోయి 2,640.20 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.74 శాతం పతనంతో 30.17 డాలర్లకు చేరుకుంది.

## ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి: మంత్రి నిమ్మల

మొదటి పేజి తరువాయి

తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల బండ వేసిందంటూ వైసీపీ నేతలు ధర్నాలు చేస్తుండడం పట్ల నిమ్మల తీవ్రస్థాయిలో స్పందించారు. విద్యుత్ చార్జీలు పెంచింది జగనే కాబట్టి, ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై రూ.16 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. మరోవైపు డిస్కంలపై రూ.18 వేల కోట్ల బకాయిల భారం పడిందని, అది ఇప్పుడు ప్రజలపై ప్రభావం చూపుతోందని అన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేశారని మంత్రి నిమ్మల ఆరోపించారు. 2014-19 కాలంలో ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు.

# వైసీపీకి మరో గట్టి దెబ్బ

మొదటి పేజి తరువాయి

కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సూచన మేరకే రాజీనామా చేశానని వెల్లడించారు. ఇక మీదట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. గత ఎన్నికల్లో ఇంతియాజ్ అహ్మద్ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ తరఫున పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. 2019లో వైసీపీ గెలిచాక ఇంతియాజ్ అహ్మద్ కృష్ణా జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. పదవీ విరమణ సమయం సమీపిస్తుండడంతో, ఆయన రాజకీయాలపై ఆసక్తి ప్రదర్శించారు. దాంతో, జగన్ ఆయనను పార్టీలోకి తీసుకోవడమే కాకుండా, కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యేను సైతం కాదని టికెట్ కేటాయించారు. కానీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంతియాజ్ అహ్మద్ ఓటమిపాలయ్యారు. ఈ స్థానంలో టీడీపీ నుంచి టీజీ భరత్ విజయం సాధించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంతియాజ్ అహ్మద్ పార్టీ కార్యకలాపాల్లో పెద్దగా కనిపించింది లేదు.

# వైఎస్ జగన్‌కు ఊహించని షాక్

మొదటి పేజి తరువాయి

ఇక ఎన్నికల ఫలితాలు మీ అందరికీ తెలిసిందేనని చెప్పారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతో చర్చించిన



అనంతరం రాజకీయాలకు సైతం దూరమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా ప్రజా సేవ చేస్తానని పేర్కొన్నారు. గత ఆరు నెలలుగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కర్నూలు నగర వాసులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పారు. రానున్న రోజుల్లో సామాజిక అసమానతలు, సమాజంలో రుగ్మతలను రూపు మాపేందుకు కృషి చేస్తానని ఇంతియాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. అందులోభాగంగా పర్యావరణ కాలుష్యం తగ్గించేందుకు పని చేస్తానన్నారు. అందుకోసం స్వచ్ఛంద సంస్థలతో, వ్యక్తులతో కలిసి పని చేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు ఇంతియాజ్ అహ్మద్ వివరించారు.

# తెలంగాణను వణికిస్తున్న పులులు

మొదటి పేజి తరువాయి



ఇంటి నుంచి కాలు బయటకు పెట్టాలంటేనే వెనక్కి జంకుతున్నారు. తాజాగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మిర్చి పంట పొలంలో పులి అడుగులు గుర్తించిన రైతులు, కూలీలు తమ పనులను ఆపేసి భయంతో ఇళ్లకు పరుగులు తీశారు. వెంటనే గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి సంచారంపై అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు గ్రామానికి వచ్చి పులి పాదముద్రలు సేకరించి.. పులినా కాదా నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రుద్రం గూడెం శివారులో ఈరోజు ఉదయం పులి కదలికలను రైతులు గుర్తించారు. మిర్చి తోటలో పులి పాదముద్రలను చూసిన వ్యవసాయ కూలీలు భయంతో అక్కడ నుంచి బయటకు పరుగులు తీశారు. పులి గుర్తులతో పాటు పులి గాండ్రింపు శబ్దాలు కూడా విన్నామని స్థానిక రైతులు, కూలీలు చెబుతున్నారు. పులి సంచారంతో మిర్చిని ఏరేందుకు వచ్చిన రైతులంతా పరుగులు పెట్టారు. గత రెండు వారాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి సంచారం కొనసాగుతోంది. గోదావరిని దాటి వచ్చి తడ్వాయి మండలం వెంకటాపురంలో పులి సంచారం కలకలం రేపుతోంది. పులిని పట్టుకునేందుకు ట్రాక్ చేస్తున్నామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నపటికీ పులి వారికి చిక్కని పరిస్థితి. నిద్ర లేచీ లేవగానే టీ కావాలని అరిచాడు.. అటువైపు నుంచి వచ్చిన రియాక్షన్‌తో ఖంగుతిన్నాడు.. అయితే ఇక్కడ సంచరించిన పులి రుద్రగూడెంలో సంచరించిన పులి ఒక్కటేనా అనేది తెలియాల్సి ఉంది. అటవీ అధికారులకు రైతులు సమాచారం ఇవ్వగా మరికాసేపట్లో వారు అక్కడకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఆ పాదముద్రలు పులివా లేక మరేదైనా జంతువుదా అనే విషయాన్ని అటవీ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రుద్రగూడెం గ్రామం అటవీ ప్రాంతానికి దగ్గరైనప్పటికీ అన్నీ కూడా మిర్చి తోటలు, పత్తి వ్యవసాయం చేసే పంట పొలాలు కాబట్టి ఈ ప్రాంతానికి పులి వచ్చే సూచనలు తక్కువగా ఉంటుంది.. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులు నిర్ధారణ చేశాకే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే పెద్ద పెద్ద అడుగులు, పులి గాండ్రిపులు వినిపిస్తున్నాయని రైతులు తీవ్ర భయాందళన వ్యక్తం చేస్తున్నారు.

# బొత్స సత్యనారాయణ కాళ్లను ఒక మంత్రి మొక్కారా?

మొదటి పేజి తరువాయి



కాళ్లను అధికారంలో ఉన్న ఒక మంత్రి మొక్కుతారా? కానీ ఉత్తరాంధ్రలో ఇలాంటి ఘటనే జరిగిందన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ సీనియర్ నాయకుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత అయిన బొత్స సత్యనారాయణ కాళ్లను గజపతినగరం సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పట్టుకున్నారన్న ప్రచారం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఇదంతా పచ్చి అబద్ధం.. ఫేక్ ప్రచారమని టీడీపీ నాయకులు చెబుతున్నారు.

**అసలేం ప్రచారం జరుగుతుందంటే..**

రెండు రోజుల కిందట వైజాగ్ ఎయిర్‌పోర్టులో బొత్స సత్యనారాయణ, కొండపల్లి శ్రీనివాస్ ఎదురుపడ్డారు. అప్పటికే ఎయిర్‌పోర్టు లాంజ్‌లో బొత్స కూర్చుని ఉండగా.. అక్కడికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వచ్చారు. బొత్సను చూడగానే కొండపల్లి శ్రీనివాస్ అభిమానంతో ఆయన దగ్గరకు వెళ్లారు. వెంటనే బొత్స కాళ్లపై పడి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంఘటన చూసి అక్కడున్న మిగతా ఎమ్మెల్యేలు ఒక్కసారిగా షాకయ్యారు. ఇదేంటని వారు మంత్రిని ప్రశ్నిస్తే.. బొత్స తనకు గురువులాంటి వ్యక్తి అని.. తమది రాజకీయాలకు అతీతమైన బంధమని చెప్పినట్లుగా ఒక ప్రచారం జరుగుతోంది. ఇది చూసి తెలుగు తమ్ముళ్లు రగిలిపోతున్నారని పెద్ద ఎత్తున దుమారం రేగింది.

**నిజంగా కాళ్లు మొక్కితే ఫుటేజీ ఏది?**

బొత్స కాళ్లను మంత్రి మొక్కారనేది అబద్ధమని.. కావాలనే కొందరు వైసీపీ నాయకులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌పై అసత్యప్రచారం చేస్తున్నారని టీడీపీ నాయకులు అంటున్నారు. కేవలం మంత్రి పరువును తీయడానికే ఇలా అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చి యంగ్ మినిస్టర్‌గా మంచి పేరు తెచ్చుకుంటుండటంతో గిట్టని బొత్స సత్యనారాయణ వర్గీయులు ఇలా తప్పుడు ప్రచారానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే బొత్స సత్యనారాయణను కొండపల్లి శ్రీనివాస్ కలిసి ఉంటే.. దానికి సంబంధించిన ఫుటేజ్‌ను బయటపెట్టాలని మంత్రి అనుచరులు సవాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన కీలక నేతల్లో బొత్స సత్యనారాయణ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర రాజకీయాలను బొత్స ప్రభావితం చేస్తున్నారు. 1994లో కాంగ్రెస్ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన వైఎస్ఆర్ చనిపోయే దాకా అందులోనే కొనసాగారు. పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా వివిధ బాధ్యతలను నిర్వర్తించారు. వైఎస్ఆర్ మరణం తర్వాత జగన్‌కు తోడుగా వైసీపీలోకి వెళ్లిన ఆయన.. ఆ పార్టీలో కూడా చక్రం తిప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం పొందినప్పటికీ.. బొత్సకు జగన్ ప్రియారిటీ ఇచ్చారు. ఎమ్మెల్సీని చేయడంతో పాటు శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఇక మంత్రి కొండపల్లి శ్రీనివాస్ టీడీపీ కంటే ముందు వైసీపీలోనే ఉన్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందే వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వైసీపీలో ఉన్నప్పుడు వీరిద్దరి మధ్య ఉన్న పరిచయాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఇలాంటి ఫేక్ ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మాజీ ప్రధాని మన్మోహన్ మృతి..

మొదటి పేజి తరువాయి



మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. మేధావి, రాజనీతిజ్ఞుడైన మన్మోహన్ సింగ్ వినయం, జ్ఞానం, సమగ్రత కలిగిన గొప్ప వ్యక్తి అని సీఎం కొనియాడారు. 1991లో ఆర్థికమంత్రిగా చేసిన సంస్కరణల మొదలు ప్రధానమంత్రిగా పదేళ్లపాటు దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని, వారి కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. "దేశాన్ని ఆర్థికంగా కొత్తపుంతలు తొక్కించిన నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. ఆయన దివంగతులయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యా. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా. దేశ ఆర్థిక వ్యవస్థకు విప్లవాత్మక సంస్కరణలతో ఆద్యం పోసిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వారి హయాంలో చేపట్టిన సంస్కరణల వల్లే మన ఆర్థిక వ్యవస్థ కొత్తపుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైఎస్ జగన్.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా తనదైన ముద్ర వేశారని గుర్తు చేసుకున్నారు. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా.. "మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారతదేశ ఆర్థికశిల్పి మన సింగ్ జీ. ఆయన మరణం దేశానికి తీరని లోటు. మన్మోహన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. రెండు పర్యాయాలు ప్రధానిగా, అంతకుముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యం. మన్మోహర్ సారథ్యంలో భారత్ అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్‌గా గుర్తించబడింది" అని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. "మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్రంగా కలచివేసింది. నిష్కళంకమైన పాలన, అత్యున్నత మానవతావాది అయిన మన్మోహన్ సింగ్ ఆధునిక భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పుల్లో ఒకరు. దేశంలో ఆర్థిక సంస్కరణల అమలుతోపాటు దేశ అభివృద్ధికి ఆయన తీసుకున్న అనేక చరిత్రాత్మక నిర్ణయాలను ప్రజలు సదా గుర్తుంచుకుంటారు" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# భూముల ధరల పెంపు వాయిదా

మొదటి పేజి తరువాయి



నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకునేందుకు మార్కెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై అధికారులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల ఇతిబాధలు పట్టించుకోకుండా ఆదాయం పెంపే లక్ష్యంగా ఏకంగా ఏటా 14వేల కోట్ల రెవెన్యూ చూపించేలా ప్రతిపాదనలు చేశారు. దీనిపై ఆర్థికశాఖ గంపెడాశలు పెట్టుకుంది. ఇది అమలైతే ఒక్క రిజిస్ట్రేషన్ల ద్వారానే ఏటా 14వేల కోట్ల ఆదాయం వస్తుందని, కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచేందుకు అనుమతించాలని ఆర్థికశాఖ, రెవెన్యూశాఖల అధికారులు ముఖ్యమంత్రి వద్ద పట్టుబట్టారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2025 జనవరి 1 నుంచే భూముల మార్కెట్ ధరలు పెంచాలని తొలుత నిర్ణయించింది. దీనిపై ప్రజల్లో కొంత ఆందోళన, అలజడి నెలకొన్నాయి. భూముల ధరలు పెంచొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలూ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుందామని, జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదావేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 30న మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం జరగనుంది. అదేరోజు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి అనగాని చెప్పారు. 'మాది ప్రజా ప్రభుత్వం.. వారికి కష్టం కలిగేలా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న అంశంపై మరోసారి అధికారులతో చర్చించాలనుకున్నాం. రెవెన్యూ సదస్సులో రెండో సెషన్ తర్వాత రిజిస్ట్రేషన్ ఐజీలతో సమావేశం నిర్వహించి తాజా పరిస్థితిపై వారిచ్చే నివేదికలపై చర్చిస్తాం. ఆ త ర్వాత సీఎంకు నివేదిస్తాం' అని అనగాని స్పష్టం చేశారు. ఇప్పటికే నిఘా విభాగం కూడా ఈ అంశంపై నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. 'రాష్ట్రంలో ఒకవైపు రెవెన్యూ సదస్సులు గ్రామగ్రామాన జరుగుతున్నాయి. ప్రభుత్వం తమ సమస్యలు తీరుస్తుందన్న నమ్మకంతో ప్రజలు భారీగా తరలివచ్చి సదస్సుల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తున్నారు. ఈ తరుణంలో భూముల మార్కెట్ ధర లు పెంచడం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది' అని నిఘా విభాగం ప్రభుత్వానికి సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా నిలిచి ఉంటుంది..

మొదటి పేజి తరువాయి




ఆయన మరణం చాలా బాధకరమన్నారు. అనేక ఉన్నత పదవులను మన్మోహన్ సింగ్ సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఆధార్, విద్యా హక్కు చట్టం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ మంచి రాజకీయ నాయకుడని ఆయనపై సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా నిలిచి ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక ప్రజల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ కార్యాలయానికి మన్మోహన్ సింగ్ భౌతిక కాయాన్ని తీసుకు వెళ్లనున్నారు. రేపు ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు ఆయన పార్థివ దేహాన్ని ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం ఏఐసీసీ కార్యాలయం నుంచి రాజ్ ఘాట్ వరకు మన్మోహన్ సింగ్ అంతియ యాత్ర నిర్వహించనున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. వృద్ధాప్య కారణంగా అనారోగ్య సమస్యలో ఆయన బాధపడుతున్నారు. ఆ క్రమంలో నిన్న రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ మన్మోహన్ సింగ్ మరణించారు.

## మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రపతి ముర్ము నివాళి

మొదటి పేజి తరువాయి

మరోవైపు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ కూడా మన్మోహన్‌కు నివాళులర్పించారు. గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. రేపు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం మాజీ ప్రధాని భౌతికకాయాన్ని సందర్శనార్థం ఆయన నివాసంలో ఉంచారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు మన్మోహన్‌కు నివాళులర్పిస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు నేతలు మన్మోహన్‌కు నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## కాలవలో పడిన బస్సు.. 8 మంది మృతి

మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులు వెల్లుడించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అయితే ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఐదుగురు మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని వివరించారు. ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికుల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయన్నారు. తల్వాండి సాబో నుంచి బఠిండా నగరానికి వస్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైందని తెలిపారు. అయితే మృతులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బఠిండాలో భారీ వర్షం కురుస్తుందన్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు.

# విద్యుత్ షాక్ కు పోటెత్తిన జనం..

## కరెంటు చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### భారీ ర్యాలీతో నిరసన...తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.

### ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం





గార్లదిన్నె **(కదిలించే వార్త) డిసెంబర్ 27** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు అడ్డగోలుగా ప్రజలమీద భారం మోపిన కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర నుంచి కరెంట్ ఆఫీస్ వరకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంద సంఘాల నేతలతో కలిసి ఆలూరు సాంబ శివారెడ్డి కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేయని హామీలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన కరెంటు చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపుని రద్దు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదని తెలిపారు. ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు జగనన్న పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా చుక్కలు చూపుతున్నారన్నారు. జగనన్న అధికారంలో ఉన్న రోజుల్లో ఏదో రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎలాంటి పథకాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని కరెంటు చార్జీలు వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఏ.ఈ విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎం



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27**పులివెందుల విజయ గార్డెన్స్‌లో జరిగిన సంగీత, అహ్మద్ ల వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వారి సతీమణి భారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని వధూవరులను ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వివాహ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## రెడ్ల సమస్యలను మాజీ సీఎం వైయస్ జగన్ కు వివరించిన ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27** పులివెందులలో పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సీఎం వైయస్ జగన్ కు రెడ్డి సమస్యల గురించి సవివరంగా తెలపడంతోపాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ఆర్ సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని, రెడ్ల మనకు సపోర్టుగా ఉంటారన్నారు.

## దోమల నియంత్రణ...మనందరి భాధ్యత

### సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27**పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్నరంగాపురం లో ఫ్రైడే-ఫ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త శైలజ. ఆశా కార్యకర్త నాగేశ్వరీ పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలపై పెందుర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ బైక్ ర్యాలీ -



పెందుర్తి **(కదిలించే వార్త) డిసెంబర్ 27**పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. రాంపురం గ్రామం నుంచి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపట్టిన బైక్ ర్యాలీ దొగ్గవానిపాలెం ఏపీఈపిడిసిఎల్ కార్యాలయాన్ని చేరుకుంది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొకం రవికి వినతిపత్రం ఇచ్చారు అదీప్ రాజ్ మాట్లాడుతూ, లి"కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొనసాగించాలి. గృహ వినియోగదారులపై మోపిన 15,485.36 కోట్ల రూపాయల అదనపు భారం వెంటనే తొలగించాలి," అని డిమాండ్ చేశారు. అదీప్ రాజ్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, లి"ప్రశ్నిస్తున్న గొంతులను అణచివేయడానికి అక్రమ అరెస్టులు, ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే వారి ధోరణి"లి అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయాలను ప్రశ్నిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## భారత మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ మరణం భారతదేశమునకు తీరని లోటు నచ్చు బాలకృష్ణ



కదిరి రూరల్ **(కదిలించే వార్త) డిసెంబర్ 27** : భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం నచ్చు బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా 10 సం.ల పాటునడిపిన సమర్ధ నాయకుడు మన్మోహన్ సింగ్. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి రాగా... అవి నేటికీ ఉపయోగపడుతున్న విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ చట్టం మొదట ఆ పథకాన్ని ప్రారంభించింది మన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలోనే ఆ పథకం అమలు పరిచి 10 సం.లు అయిన తరువాత మాజీ పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంతాపురం రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో మరల మన్మోహన్ సింగ్ రాహుల్ గాంధీ సోనియా గాంధీ అనంతపురం జిల్లాకు 2016 లో విచ్చేశారు అని గుర్తు చేసుకుంటూ జిల్లా తో ఆయనకు ఉన్న అనుబంధం ఈ ఆర్థిక దిగ్గజానికి ఇవియే మా కన్నీటి నివాళ్ళు అని ఆయన చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో నచ్చు బాలకృష్ణ యాదవ్ , చిలమత్తురు మోహన్ గాంధి, కె ఖదబకష్ అశ్రఫ్, నీలోఫర్, శౌకత్ అలీ ఖాన్, జాఫర్,చంద్ర, మహేష్, శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## జోరు వానలో ఆగని పోరుబాట



కదిరి రూరల్ **(కదిలించే వార్త) డిసెంబర్ 27** కదిరి నందు పెంచిన కరెంటు చార్జీలపై పోరు బాటలో పాగొన్న మగ్బుల్ పూల శ్రీనివాస రెడ్డి ఎస్ ఎం డి ఇస్మాయిల్. వజ్ర భాస్కర్ రెడ్డి. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలి- వైసిపి రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాస రెడ్డి . కదిరినందు కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ మగ్బుల్ పూల శ్రీనివాస రెడ్డి . ఇతర నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపుతూ భారీ ర్యాలీగా బయలుదేరి ఎలక్ట్రికల్ ఆఫీసు వరకు వెళ్లి సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. కరెంటు చార్జీల పెంపును కూటమి ప్రభుత్వం తక్షణమే ఉసంహరించుకోవాలి... లేని యెడల చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు మా వైసీపీ పోరాటం ఆగదు. ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొసాగించాలి. తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కదిరి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలపై కరెంట్ చార్జీల బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్లకార్డులు చేత పట్టుకుని కదిరి పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఆఫీసు వరకు భారీ జనసంద్రం నడుమ ర్యాలీగా వెల్తూ రొడ్డు పై ర్యాలీగా బయలుదేరి నిరసన తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా పూల శ్రీనివాస రెడ్డి . మాట్లాడుతూ తప్పుహామీలతో గద్దెనెక్కి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు చుక్కలు చూపుతున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ,15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలని,ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలని,ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఅభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

### పేద ప్రజల ఆరోగ్య భద్రత మాది...

### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి





పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27** పులివెందుల పట్టణం లోని శాసనమండలి సభ్యులు నివాసం నందు పులివెందుల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సుమారు 10 మంది బాధితులకు సుమారు .24,15,531/- లక్షల విలువచేసే చెక్కులను శాసనమండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని , పేద ప్రజలు డబ్బులు లేక వైద్యానికి దూరం అవ్వకూడదని, అన్ని రకాల రోగాలను ఆరోగ్య శ్రీ లో ప్రభుత్వం పొందుపరిచిందని, దాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని, ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క చెక్కును కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవజేశారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పులివెందుల పట్టణం, ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన బోగల మహేశ్వరరెడ్డి కుమారుడు హరి నందన్ రెడ్డి కు 10,00,000/- ,పెద్ద కొండప్ప కాలనీకి చెందిన మిట్ట వెంకటసుబ్బమ్మ కు .3,00,417/- , గుంత బజార్ కాలనీకి చెందిన షేక్ సికిందర్ కుమార్తె షేక్ హదియా కు %=o%.99,144/-,రాగిమనిపల్లి వీధికి చెందిన తుమ్మల గంగా తేజస్ రెడ్డి కు 26,772/-,వేముల మండలం, నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి వెంకటకృష్ణారెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి యోగేశ్వర్ రెడ్డి కు %=o%.10,000/-,మేడి పెంట్ల గ్రామానికి చెందిన కానాల విజయ కుమారి కు 30,028/-చక్రాయపేట మండలం, మహాదేవపల్లి గ్రామానికి చెందిన గుండు బాల నరసింహులు కు .1,09,401/-,దేరంగుల సావిత్రి కు .20,000/-వేంపల్లి మండలం, వేంపల్లి పట్టణానికి చెందిన పగిడిపల్లి ప్రశాంతి కు .6,53,694/- ,షేక్ ముల్లా జాఫర్ వలి కు .1,66,075/- రూపాయలు వీరికి ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి శాసనమండలి సభ్యులు శ్రీరామ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ





తొండూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 27** తొండూరు, సింహాపురం మండల్లాలోని మల్లేల, రావులకొలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 7,9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలకు శుక్రవారం స్కాలర్ షిప్ కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రగతి విద్యా జ్యోతి స్కాలర్ షిప్ కింద ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీకి చెందిన విద్యార్థినిలను ఎంపిక చేసి రూ.5వేల చొప్పున పంపిణీ చేశామన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

### కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి.

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్



పినపాక **(కదిలించే వార్త) డిసెంబర్ 27**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతన 26,000 నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మె సందర్భంగా మణుగూరు మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలన్నారు. వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి



సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సిఐటియూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, రంగా, సదానందం, రాములు, బొల్లం రాజు, కోడి నరసింహారావు, రమేష్ సాగర్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి అధినేతతో బివి సుబ్బారెడ్డి మర్యాదపూర్వక కలయిక



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27**వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో బి వి ఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వాటిలో భాగంగా బి వి సుబ్బారెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవగా ఎలా ఉన్నావ్ సుబ్బారెడ్డి అని పేరుతో పిలిచి ఆప్యాయంగా హత్తుకొని చిరునవ్వుతో పలకరింపగా సుబ్బారెడ్డి పలు విషయాలను వారితో ముచ్చటిస్తూ వారి దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఏది ఏమైనా నేను ఉన్నాను ఎవరు అధైర్యపడవలసిన అవసరంలేదని భరోసా నమ్మకాన్ని కల్పించడంతో సుబ్బారెడ్డి జగన్మోహన్ రెడ్డితో రానున్న రోజులలో మీరు మళ్ళీ ముఖ్యమంత్రిగా అవుతారని ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా ఉన్నారని, కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని వారితో భేటీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బివిఎస్ ట్రాన్స్పోర్ట్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ చార్జీల భారం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27** గత ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా అవినీతికి పాల్పడడం వలనే విద్యుత్ చార్జీలు పెరిగాయని మీరు పెంచిన విద్యుత్ చార్జీలకు మీరే ఇవాళ ర్యాలీ చేస్తుంటే ప్రజలు నవ్విపోతున్నారని, పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని చంద్రబాబు తగ్గించాలంటూ.. ఎంపీ అవినాష్ రెడ్డి వైసిపి నాయకులు ధర్నాలు ర్యాలీలు చేయడాన్ని ఏమంటారో ప్రజలు ఆలోచన చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు యూనిట్ విద్యుత్తు ?4.86 కి కొన్నప్పుడు... విద్యుత్తు డిమాండు లేకపోయినా కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్తు కొంటున్నారు చంద్రబాబు అని ఆరోపించారు జగన్రెడ్డి, అదే యూనిట్ విద్యుత్తును ?7.20 నుంచి ?8.27 కి కొని నాణ్యమైన విద్యుత్తు అని ప్రజల చెవిలో ఖాళీ ఫ్లవర్లు పెట్టి... ఎన్ని వేలకోట్ల కమిషన్ నొక్కేసి ఉంటారో పక్కన పెడితే ఎన్ని వేలకోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారో అర్థం చేసుకోవాలని,2014 - 19 లో బాదుడే బాదుడు అని గుండెలు బాదుకున్న జగన్మోహన్ రెడ్డి అదే కాలంలో వాడుకున్న కరెంటుకు మన నుంచి వసూళ్లు చేసినవే... ట్రూఅప్ చార్జీలు , అధిక ధరలకు జగన్రెడ్డి కొన్న విద్యుత్తుకు నొప్పి తెలియకుండా మన దగ్గర ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నవే 1 2 చార్జీలు మొన్నటివరకు ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) చైర్మన్ గా పని చేసిన జగన్రెడ్డి బంటు నాగార్జునరెడ్డి... 2022-23 కాలంలో అధిక ధరలకు కొనుగోలు చేసిన విద్యుత్ చార్జీల భారాన్ని.. జనవరి నుంచి చార్జీలు పేరుతో వసూలు చేసుకోమంటూ అనుమతిస్తూ సంతకం పెట్టి దిగిపోయాడు ,5 ఏళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి... ఇప్పుడు దొంగే... దొంగా దొంగా అని మాజీ జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు అరవడం ఎంత మటుకు సబబు అని హేతువు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ చార్జీల బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట

### విద్యుత్ శాఖ డి ఈ కి వినతి పత్రాన్ని అందించిన ఎంపీ అవినాష్ రెడ్డి





పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 27**విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా పులివెందుల పాత పార్టీ ఆఫీస్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలపై భారం పడకుండా చేయాలని కరెంట్ డి ఈ కి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ కోడి రమణ కో ఆప్షన్ చంద్రమౌళి, మరియు పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంచను.. ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన. 6 నెలల్లోనే ప్రజలపై, రూ.15,485.36 కోట్లు భారం మోపి దగాచేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం తెలియజేస్తూ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలని మరియు ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని







ప్రభుత్వానికి చేస్తున్నామని, ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రచారం చేసుకొని గద్దె నెక్కి హామీలను మరచి, సంక్షేమాన్ని, సంక్షేమ పథకాలను గాలికొదిలేసి సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మూడవ రోజు ఉత్సాహభరితంగా
# కొనసాగిన పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోటీలు

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిర్వహించిన ఈ క్రీడలు, ఆటల్లో ఉల్లాసంగా పాల్గొన్న పోలీసులు**

అనంతపురం జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 26:** క్రైమ్, జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోటీలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో మూడవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో నిర్వహించిన ఈ క్రీడలు, ఆటల్లో పోలీసులు ఉల్లాసంగా పాల్గొన్నారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో అనంతపురం రూరల్ సబ్ డివిజన్ జట్టుపై జిల్లా పోలీస్ ఏ.ఆర్ విభాగం జట్టు గెలిచింది. అదేవిధంగా... కబడ్డీ పోటీలు జరిగాయి. 200/400 మీటర్ల పరుగు, 4%ఇ%400 రిలే, జావెలిన్ త్రో, హైజంప్, లాంగ్ జంప్ లు నిర్వహించారు. జిల్లాలోని సబ్ డివిజన్లతో కలిపి 7 బృందాల సభ్యులు ఈ క్రీడలు, ఆటల్లో పాల్గొన్నారు. గొలుసు దొంగ అరెస్ట్.. డి.ఎస్.పి శ్రీనివాసులు.

# గొలుసు దొంగ అరెస్ట్.. డి.ఎస్.పి శ్రీనివాసులు.

రెండు జతల బంగారు కమ్మలు,

బంగారు చైను లు స్వాధీనం..

కేసు నమోదు చేసిన వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్.



ధర్మవరం **(కదిలించే వార్త) డిసెంబర్ 27 :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణములోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కళా జ్యోతి సర్కిల్, అంజుమాన్ సర్కిల్ నందు మహిళలకు మాయమాటలు చెప్పి వారి వద్ద బంగారము గొలుసు బంగారం కమ్మలు దొంగలించుకొని వెళ్లిన దొంగ సాకే నారాయణ.. కేతిరెడ్డి కాలనీ అరెస్టు చేసినట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరులతో పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగిరి మండలం నరసన్నకోట గ్రామానికి చెందిన సాకే నారాయణ, ప్రస్తుతం ధర్మవరం లోని కేతిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నాడు అని తెలిపారు. మహిళలకు మాయమాటలు చెప్పి మహిళల దగ్గర గల బంగారు గొలుసులను దొంగలించడం, తాళం వేసిన ఇళ్లపై దృష్టి పెట్టి దొంగతనాలు చేయడం సాకే నారాయణకు అలవాటుగా మారిందని తెలిపారు. అంతేకాకుండా ఎల్సికే పురం నందు రాత్రి సమయాలలో ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంటిలో ఉన్న బంగారు వస్తువులను దొంగలించకపోవడం జరిగిందని తెలిపారు. తదుపరి సాకే నారాయణ ను శుక్రవారం ఉదయం ఎర్రగుంట సర్కిల్ వద్ద వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ఎస్ఐ గోపి కుమార్ స్టేషన్ సిబ్బంది శివకుమార్ ,శివశంకర్, భాస్కర్, సహాయములతో దాడి చేసి, అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దొంగ సొత్తును పైకేసులలో ముందు చర్య నిమిత్తం స్వాధీన పరుచుకొని ముద్దాయిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయి నుండి రెండు జతల బంగారు కమ్మలు సాదా కమ్మలు ఒక బంగారు చైనులు 2, మొత్తం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ నాగేంద్రప్రసాద్ను ,ఎస్సై గోపి కుమార్ను, స్టేషన్ సిబ్బంది శివకుమార్, శివశంకర్, భాస్కర్లను అభినందించారు.

# జగన్ చేసిన పాపాల వలనే నేటి విద్యుత్ ఛార్జీల భారం.

-జగన్ హయాంలోనే విద్యుత్ ఛార్జీల పెంచాలని నిర్ణయం.

-అన్నీ తెలిసినా ఇప్పుడు నిరసనల పేరుతో నాటకాలు ఆడుతున్నారు.

-వైసీపీ చేపట్టిన పోరుబాటపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 27 :** జగన్ చేతకానితనం, స్వార్థ ప్రయోజనాలతో తీసుకున్న నిర్ణయాల కారణంగానే నేటి విద్యుత్ ఛార్జీల పెంపు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ శుక్రవారం చేపట్టిన విద్యుత్ ఛార్జీలపై పోరుబాట కార్యక్రమం మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014-19 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా చూశారన్నారు. కానీ ఆ తర్వాత జగన్ విద్యుత్ రంగాన్నే దెబ్బతీశారన్నారు. ఆ రోజు ఉన్న పీపీఏలను రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారన్నారు. ఆ రోజు నుంచే రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు మొదలయ్యాయన్నారు. మరోవైపు విరివిగా లభిస్తున్న సోలార్, విండ్ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆ కంపెనీలను వెళ్లగొట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయాన్ని దాచి పెట్టలేరన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం జగన్ దేనని దగ్గుపాటి అన్నారు. నీ హయాంలోనే విద్యుత్ ఛార్జీల పెంపు పై ప్రతిపాదనలు వచ్చాయని.. చేసేదంతా చేసి ఇప్పుడు నిరసనల పేరుతో నాటకాలు ఆడుతున్నారన్నారు. నీ కపట నాటకాల్ని, మీ మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెడుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# మరణం దేశానికి తీరని లోటు.

-ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్ సింగ్.

-మన్మోహన్ సింగ్ స్మృతిపై సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 27 :** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కల్గించిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసుకున్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారాన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సానుభూతి తెలియజేశారు.

# ధర్మవరం పట్టణంలో ఫెడరలు బ్యాంకు ఆధ్వర్యంలో, నెహ ఐ కేర్ క్లినిక్ వారి ఉచిత కంటి పరీక్షా కేంద్రం.



ధర్మవరం **(కదిలించే వార్త) డిసెంబర్ 27 :** ధర్మవరం పట్టణంలో ఫెడరల్ బ్యాంకు ఆధ్వర్యంలో, నెహ ఐ కేర్ క్లినిక్ వారి ఉచిత కంటి పరీక్షా కేంద్రం బ్యాంకు నందు నిర్వహించారు.క్రిస్మస్ మరియు నూతన్ సంవత్సరం సందర్భంగా నేహా ఐ కేర్ క్లినిక్ ప్రొప్రైటర్ ఏ. ప్రవీణ్ కుమార్ డి ఒ ఎ,(ఆప్తాల్ ) సహకారం తో ఉచిత కంటి పరీక్ష ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా సుమారు వంద మందికి పైగా కంటి పరీక్షలు చేయడం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని ఈ సందర్భంగా ఫెడరల్ బ్యాంక్ మేనేజర్, ఆకురాతి ఓం సాయి వెంకట నరేంద్ర మాట్లాడుతూ ప్రతి యేటా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని ఈ రోజు ఫెడరల్ బ్యాంకులో ప్రొప్రైటర్ ఏ. ప్రవీణ్ కుమార్ సహకారం తో ఉచిత కంటి పరీక్ష నిర్వహించటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ ఈలాంటి సేవలు మరెన్నో కొనసాగిస్తామని తెలియజేసారు. ఈ క్యాంప్ లో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను
# అన్ని రకాలుగా ప్రోత్సహించాలి.

-పీఎంఈజీపి కింద రుణాలు మంజూరు అయిన యూనిట్లు అన్ని గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-స్టాండప్ ఇండియా కింద ఎస్సీ మరియు ఎస్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి

-శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్.



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 27 :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 53వ జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, (డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలో 2020 -23 మరియు 2023- 27 పరిశ్రమల పాలసీలో 15 యూనిట్లకు గాను 239.45 లక్షల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపి పథకం ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లు అన్ని గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా స్టాండప్ ఇండియా కింద ఎస్సీ మరియు ఎస్టీ లబ్ధిదారులకు రుణము మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకర్లు అందరికీ తగిన సూచనలు ఇవ్వాలని ఎల్డీఎంని ఆదేశించారు. ప్రైవేట్ బ్యాంకులు ప్రభుత్వ స్కీమ్స్ కి రుణాలు మంజూరు చేయడం లేదని, ఆర్బిఐ గైడ్లెన్స్ ప్రతి బ్యాంకు పాటించాలని, ఈ విషయమై ఆయా బ్యాంకుల హెడ్ ఆఫీస్ లకు లేఖ రాయాలన్నారు. బ్యాంకులవారీగా వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల పార్కులు ఏర్పాటుకు అనువైన భూమిని గుర్తించాలని, ఆ విధంగా పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జెడ్.ఎంని ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను గ్రామ సచివాలయ అధికారులు గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు శిక్షణ కార్యాలయాలను గుర్తించి అందులో వారికి తగిన శిక్షణ అందించేలా ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో ఏర్పాటు కాబోతున్న ఎకో స్టీల్స్ పరిశ్రమకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జిల్లా పరిశ్రమల అధికారిని మరియు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ను ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం కింద అర్హులైన ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలకు విరివిగా రుణ సదుపాయములు కల్పించే విధంగా జిల్లాలోని అన్ని బ్యాంక్ లను ఆదేశించాలని ఎల్డీఎంని ఆదేశించారు. పెన్నా సిమెంట్స్ నందు జరిగిన ఘోర ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ ఇటువంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని జిల్లా సేఫ్టీ కమిటీ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఫైర్, పొల్యూషన్, గ్రౌండ్ వాటర్, అన్ని శాఖల అధికారులు చాలా సీరియస్ గా పని చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 64 పరిశ్రమలకు స్టాటిటరి నోటీసులు ఇవ్వడం జరగగా, వాటికి సంబంధించిన రిపోర్టులను అందించాలన్నారు. జిల్లాలో 89,500 ఎంఎస్ఎంఈలు వుంటే కేవలం 14,000 ఎంఎస్ఎంఈలు సర్వే చేయటం జరిగిందని, ఇప్పటివరకు 18 శాతం మాత్రమే సర్వే పూర్తిచేయటం జరిగిందని జనవరి నెలాఖరిలోగా సర్వే పూర్తి చేసేలా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిక్కీ ప్రతినిధి వెంకటేష్ మాట్లాడుతూ లబ్ధిదారులకు 10 లక్షల రుణాలు మంజూరైన వాటిని గ్రౌండింగ్ చేయడం లేదని, పలువురు బ్యాంకర్లు పథకాలు ఏవి లేవని తమకు చెబుతున్నారని, అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జీఎం.శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జెడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఖాదీ ఏడీ వెంకట్రావు, ఏపీపీసీబీ అనలిస్టు ఉమామహేశ్వరి, ఫ్యాక్టరీ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున, నాబార్డ్ ఏజీఎం అనురాధ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిఎస్డిఓ ప్రతాపరెడ్డి, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

# అనంత నగరంలో వైసీపీ శ్రేణులతో కలిసి ర్యాలీ

మోసానికి బ్రాండ్ అంబాసిడర్.. ఎన్డీఏ ప్రభుత్వం

చంద్రబాబు పాలనలో బాదుడు గ్యారంటీ

ప్రజలను ముంచడంలో త్రిపుల్ పీహెచ్‌డీ చేసిన ప్రభుత్వం

కరెంట్ చార్జీల పెంపుతో రూ.15 వేల కోట్ల భారం

సంపద సృష్టి అంటే ప్రజలపై భారం వేయడమా?

వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్

అనంత నగరంలో వైసీపీ శ్రేణులతో కలిసి ర్యాలీ

ఎస్ఈ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

మృతికి నివాళి అర్పించిన వైసీపీ నేతలు








అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) డిసెంబర్ 27 : అధికారం కోసం ప్రజలను నమ్మించడం.. సీఎం కుర్చీలో కూర్చోగానే మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం..వంచించడం..నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు త్రిబుల్ పీహెచ్‌డీలు చేశారన్నారు. కరెంట్ చార్జీల బాదుడుపై శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ పోరుబాట నిర్వహించింది. నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను.. తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలల్లోనే ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. చంద్రబాబు పాలన.. చంద్రబాదుడు పాలనగా మారిందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, ఆదాయ మార్గాలు కూడా లేకపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెంచిన కరెంట్ చార్జీలు ప్రజలపై పెనుభారంగా మారుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ' ఏమో గానీ ఇప్పుడు 'బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమా? అని ప్రశ్నించారు.





### పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఏముందంటే.. " విద్యుత్ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఒక వైపు అధిక ధరలతో.. మరో వైపు ఆదాయాలు తగ్గిపోయి సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడాన్ని ఖండిస్తున్నాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు భారీగా పెంచడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేలాది రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని ట్రూ అప్ చార్జీలు ఎత్తివేస్తామని.. అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు గారు, కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు చార్జీలకు సంబంధించి ఇప్పటికే రూ.6 వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో 9,412.50 కోట్ల భారం వచ్చే జనవరి నెల నుంచి వినియోగదారులపై మోపేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడు అత్యంత దారుణం. అనంతపురం జిల్లాలో 6,95723 గృహ వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వాణిజ్య అవసరాల కనెక్షన్లు 82,553.. పరిశ్రమలకు సంబంధించి 5686 కనెక్షన్లు ఉన్నాయి. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించి 91,581 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పెరిగిన విద్యుత్ చార్జీల భారం ఆయా వర్గాలపై పడుతోంది. ఈ ఏడాది అక్టోబర్లో వచ్చిన కరెంటు బిల్లులకు, నవంబర్, డిసెంబర్లో వచ్చిన కరెంటు బిల్లుల్లో బాదుడు కనిపించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. రూ. వందల్లో వచ్చే కరెంటు బిల్లులు రూ.వేలకు చేరుకుంటోంది.. అంత మొత్తంలో బిల్లులు కట్టుకోలేక నరకం చూస్తున్నారు. ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పరిస్థితి మారిపోయింది. 200 యూనిట్లలోపు వాడుకున్నా సరే.. వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. దళిత కాలనీల్లో, వారి జీవితాల్లో చీకట్లు నింపుతున్నారు. చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. తక్షణమే ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలి.

### డిమాండ్స్:

1. గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల భారాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి.
2. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలి.



3. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలి.
4. వ్యవసాయ పంపుసెట్లకు వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలి




### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళి అర్పించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ చేపట్టిన ర్యాలీకి ముందు బ్రహ్మం గారి గుడి సమీపంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ దేశం ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని తెలిపారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకుందని, శింగనమల నియోజకవర్గం బండ్లపల్లిలో ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే వచ్చిందని గుర్తు చేశారు. ఆయన మరణం దేశానికి తీరనిలోటని అన్నారు.

# విద్యుత్ చార్జీల బాదుడుపై కళ్యాణదుర్గంలో వైసీపీ పోరుబాట

కూటమి ప్రభుత్వం పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి



కళ్యాణదుర్గం (కదిలించే వార్త) డిసెంబర్ 27 : రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం లో పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు,బోయ తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. 27-12-2024 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల జడ్పిటిసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల పార్టీ కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ లో పాల్గొన్న :మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి..




ధర్మవరం ధర్మవరం(కదిలించే వార్త) డిసెంబర్ 27 : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ధర్మవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్బిఐ కాలనీ లోని కేతిరెడ్డి ఇంటి నుండి కాయగూరల మార్కెట్ వద్ద గల విద్యుత్ శాఖ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ధ్వనులతో కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ ఏ డి ఈ లక్ష్మీనరసింహారెడ్డి కు వినతి పత్రాన్ని అందజేస్తూ సామాన్య ప్రజల పైన భారం పడకుండా చేస్తూ న్యాయం చేయాలని వారు కోరడం జరిగింది. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా పోరు బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన ర్యాలీ జరిగిందని, ఇందులో భాగంగా ధర్మారంలో కూడా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించడం జరిగిందని తెలిపారు.ట్రూ ట్రాప్ చార్జీల పేరుతో పేద ప్రజలపై భారాన్ని మోపడం సరైన పద్ధతి కాదు అని తెలిపారు. చార్జీల పెంపుపై తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలలు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కుంగలో తొక్కి, హామీల విషయం మరవడం దారుణమని వారు దుయ్యబట్టారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు తప్పుడు హామీలు ఇచ్చి అధికారం చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యుత్ చార్జీల పేరిట ప్రజలపై 15000 కోట్ల రూపాయలు భారం వేయడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో విద్యుత్ అవసరాల నిమిత్తం కొనుగోలును అధిక ధరకు కూడా కొనుగోలు చేయడం సమంజసమేనా??? అని ప్రశ్నించారు. ప్రజలను దగా చేయడం మోసపుచ్చడం ఎన్డీఏ ప్రభుత్వానికి అలవాటైందని తెలిపారు. ఇకనైనా ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదని వారు పిలుపునిచ్చారు. ర్యాలీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన చార్జీలను తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు సల్పి ప్రజలకు న్యాయం చేకూర్చుతామని తెలిపారు. రాష్ట్ర ప్రజల్ని మభ్య పెట్టడంలో చంద్రబాబుకు సాటి ఎవరూ లేరని తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీల భారం కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలు, చేనేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, తాడిమర్రి ఎంపీపీ పార్టీలు భువనేశ్వర్ రెడ్డి, గుర్రపు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాపరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాల్రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి ,పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేశు, గోరకాటి పురుషోత్తం రెడ్డి, అత్తర్ జిలాన్, కే తా లోకేష్ ,బడన్నపల్లి కేశవరెడ్డి ,వార్డు ఇన్చార్జులు కత్తి పెద్దన్న, చెలిమి పెద్దన్న కేశగాల్ల కృష్ణ, సుభాన్ భాష, నియోజకవర్గ కన్వీనర్లు, విద్యార్థి సంఘం నాయకులు పురుషోత్తం, రాజశేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమకు నీటిపారుదల మంత్రిత్వ శాఖ

నిమ్మలకు అవకాశం.. పశ్చిమకు రూ.8 కోట్లు.. ముంపు నివారణకు చర్యలు .

మరో ఐదు రోజుల్లో 2024 సంవత్సరం వెళ్లిపోతోంది. 2025 వస్తున్న వేళ.. ఈ ఏడాది చోటు చేసుకున్న చీకటి వెలుగులను సమీక్షించుకుందాం. నీటిపారుదల శాఖ పనితీరును తెలుసు కుందాం. ఐదేళ్లపాటు పడకేసిన ప్రాజెక్టులకు ఆరు నెలల నుంచి మోక్షం వచ్చింది. వైసీపీ పాలనలో పోలవరం దగ్గర నుంచి డెల్టా ఆధునికీకరణ వరకు అన్నింటికీ గండాలే. వీటి పనులకు నిధులు కేటాయించినట్టే కేటాయించి చివరకు విడుదల కాకుండా నాటకాలాడి రైతులను మోసం చేశారు. ఆ నిర్లక్ష్యం స్థానంలో కూటమి ప్రభుత్వం ఎక్కడికక్కడ నిధులు, పనులు సమకూ ర్చింది. పోలవరాన్ని వచ్చే రెండున్న రేళ్లలో పూర్తి చేసేందుకు పనులకు అత్యవసర కార్యాచరణ ప్రకటించింది. డెల్టాలో కాల్వల పూడిక తీతకు ఎనిమిది కోట్లు విడుదల చేసింది. పశ్చిమకు నీటిపారుదల మంత్రిత్వ శాఖను కేటాయించడం ఇదే తొలిసారి. ఆ బాధ్యతను పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకు అప్పగించారు. ఈ ఏడాది ఇవే జలవనరుల శాఖలో అతి ముఖ్య చర్యలు. ఏడాది జల వనరుల శాఖలో చీకటి వెలుగులున్నాయి. తొలి ఆరు నెలల్లో అధికారంలో ఉన్న వైసీపీ అప్పటివరకు పోలవరం ప్రాజెక్టును పడకేసేలా చేసింది. కేవలం ప్రాజెక్టు పనుల్లో ఇంతకుముందు టీడీపీ ప్రభుత్వం 72 శాతం పూర్తి చేయగా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 3.1 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఈ వ్యత్యాసాన్ని గమనిస్తే ఏ ప్రభుత్వంలో ఎంత పని జరిగింది ఇట్టే తెలుస్తుంది. దీనికితోడు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలులోను జగన్ ప్రభుత్వం చూసీచూడనట్టుగా వదిలేసింది. ఒకప్పుడు పోలవరం ప్రాజెక్టు పురోగతి ఎలా ఉందనే విష యాన్ని పక్కన పెట్టి కేవలం టీడీపీపై కక్ష పూరితంగానే అన్నట్టుగా వ్యవహరించింది. కుడికాల్వకు కనెక్ట్‌య్యేలా నిర్మిస్తున్న జంట గుహలు కుప్పకూలినా దిక్కుదివాణం లేదు. ఆఖరుకి ప్రధాన డ్యాం నిర్మాణానికి అడ్డంకిగా దయా ఫ్రంవాల్ మారడానికి ఆనాటి ప్రభుత్వమే కారణ భూత మైంది. 2022లో దయాఫ్రంవాల్ గోదావరి వరదలతో దెబ్బ తింది. కనీసం నిపుణులతో చర్చించి ప్రత్యా మ్నాయం ఏం చేయాలనే దానిపైన సరైన నిర్ణయం తీసుకో లేకపోయింది. జల విద్యుత్ కేంద్రం పనులు ముందుకు వెళ్ళక సాగిల పడ్డాయి. కనీసం కేంద్రాన్ని ఒప్పించి సంతృప్తికర నిధులు రప్పించారా అంటే దానిలోనూ విఫలమే. ఆర్అండ్ఆర్ పనుల్లోను ఇదే నిర్లక్ష్యం. నిర్వాసిత కుటుంబానికి రూ.ఐదు న్నర లక్షలకు బదులుగా రూ.పది లక్షలు వ్యక్తిగత పరిహారం మంజూరు చేస్తామంటూ ఎన్నికల హామీలు ఇచ్చి అధి కారంలోకి వచ్చిన తర్వాత దీనిని గాలిలో కలిపారు. ఎన్నికలకు ముందు ఓట్లను దండుకునేందుకు కేవ లం కొంతమందికి మాత్రమే వ్యక్తిగత పరిహా రం వారి ఖాతాల్లో జమ చేశారు. పునరావాస కాలనీల్లో కనీస సౌకర్యాల కల్పనలోనూ వైసీపీ నిర్లక్ష్యం అంతాఇంతా కాదు. అతి ముఖ్యమైన మెట్టకు సాగు, తాగునీరు అందించే పథకాలను గోదారిలో కలిపినట్టుగా వ్యవహరించింది. కనీసం డెల్టా ఆధునికరణ పనులకు దిక్కులేకుండా పోయింది. ఏ బడ్జెట్‌లోనూ తగినన్ని కేటాయింపులు ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వ హయాం అంతా జల వనరుల విభాగంలో అంతా నగుబాటగానే సాగింది.

కూటమిలో ప్రాజెక్టులు దీటుగా..

వైసీపీ పాలనలో ఏదైతే వైఫల్యాలను మూటకట్టుకుందో తాజాగా ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్వల్పకాలంలోనే విజయాల వైపు దూసుకెళ్తుంది. పోలవరం ప్రాజెక్టుకు జవసత్వాలు తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి సోమవారం పోలవరంగా స్ఫూర్తి కొన సాగిస్తూ అధికార పగ్గాలు చేపట్టిన ఆరు నెలల్లోపే రెండు సార్లు ప్రాజెక్టును సందర్శించి పనులను పర్యవేక్షించి నిపుణులతో, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఆ మేరకు కేంద్రానికి నివేదించారు. తగినన్ని నిధులు కోసం అభ్యర్థించే తడవుగా రూ.12,800 కోట్లు తక్షణ పనుల కోసం మొదటి దఫాగా కేంద్రం విడుదల చేసింది. కాలయాపన జరగకుండా నిపుణుల సలహాలు తీసుకుంటూనే పనుల పూర్తికి కాంటాక్టు ఏజెన్సీని అప్రమత్తం చేసి ఇంజనీర్లకు ఆ మేరకు బాధ్యతలు అప్పగించారు. వైసీ పీ హయాంలో దెబ్బతిన్న దయాఫ్రం వాల్ రెండోసారి నిర్మాణానికి సమా యత్తమయ్యారు. వైసీపీ పాలనలో పోలవరంను నిర్లక్ష్యం చేసిన పాపానికి దాదాపు 15 వేల కోట్ల నష్టం వాటిల్లినట్టుగా తాజాగా పోలవరానికి వచ్చిన సీఎం చంద్రబాబు ప్రకటించారు. పనిలో పనిగా వచ్చే ఏడాదిలోపే దయాఫ్రంవాల్ నిర్మాణం, సమాంతరంగా ప్రధాన డ్యాం (ఈసీఆర్ఎఫ్) నిర్మాణానికి నిపుణులు ఓకే చేసినట్టుగా తీపి కబురు అందించారు. ఫలితంగా పనుల్లో జాప్యం లేకుండా తొలుత దయాఫ్రంవాల్ నిర్మాణంతో సహా కుడి, ఎడమ కాల్వల కనెక్టవిటిల కోసం 2026 వరకు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రకటించారు. ఒక ప్రధాన డ్యాం నిర్మాణంలో పనుల పూర్తికి ఈ తరహా కార్యాచరణ ప్రకటిం చడం ఇదే ప్ర?థమం. పోలవరం ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లో పూర్తికే కంకణం కట్టుకోవడం రైతువర్గాలకు ఓ వరంగా చెప్ప వచ్చు. పశ్చిమ డెల్టాకు ఈ ఏడాది కలసి వచ్చింది. అధిక వర్షాలకు పంట పొలాలు ముంపుబారిన పడ్డాయి. డ్రెయిన్లు పూడుకుపోయాయి. పూడిక తీయడానికి ఆగమేఘాలపై నిధు లు కేటాయించారు. సుమారు రూ.8 కోట్లు మంజూరు చేశారు. గుర్రపు డెక్క, తూడు తొలగించారు. పూడిక తీయించారు. ఎత్తిపోతలకు ఇక మోక్షమే.. మెట్ట ప్రాంతానికి సాగు, తాగునీరు ఇవ్వడానికి ఉద్దేశించిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఐదేళ్ల పాటు వదిలేశారు. బడ్జెట్‌లో కేటాయింపులు ఇచ్చి కాగి తాల మీద లెక్కలు చూపించారు. తాడిపూడి నుంచి ఉమ్మడి కృష్ణా జిల్లా వరకు గోదావరి జలాల తరలింపుకు వీలుగా టీడీపీ హయాంలో రూ.4,890 కోట్ల వ్యయంతో అప్పట్లో ప్రతిపాదనలు ఆమోదించారు.

# అనంతపురం నగరంలో గంజాయి కలకలం.

-4,270 గ్రాముల గంజాయి, 10 సెల్ ఫోన్లు స్వాధీనం

-10 మంది గంజాయి ముఠా అరెస్టు చేసిన బుక్కరాయసముద్రం పోలీసులు.




అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 27 : అనంతపురం నగరంలో గంజాయి కలకలం రేపింది.మహరాష్ట్ర నుండీ రైలులో గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి అనంతపురంలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది అని పోలీసులు తెలిపారు.సోలాపూర్, కురువాడి ప్రాంతాలలో కిలో గంజాయి రూ. 15 వేలుకు కొనుగోలు చేసి ఇక్కడ రూ 83 వేలు విక్రయిస్తున్నరని అరెస్టయిన ఈ ముఠా గురించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ గంజాయి తరలిస్తున్న ముఠా వివరాలు,

1) తాడిపత్రి సయ్యద్ మహమ్మద్ నవాజ్, వయస్సు 23 సం., గుత్తి రోడ్డు, ఆర్వీనాయుడు కాలనీ , అనంతపురం 2) గౌస్ మొహిద్దీన్ ఏ తొత్తి, వయస్సు 21 సం., హెచ్ ఎల్ సి,కాలనీ, అనంతపురం 3) ఎర్రోళ్ల జశ్వంత్ ఏ బిట్టు, వయస్సు 21 సం., ఎర్రనేలకొట్టాల, అనంతపురం 4) కడవకల్లు మురళీధర్,చింటు, వయస్సు 26 సం., లెక్చరర్స్ కాలనీ, అనంతపురం 5) షేక్ మహమ్మద్ గౌస్ ఏ పిట్టు, వయస్సు 26 సం., ఉమానగర్, అనంతపురం 6) మైనర్ 7) మామిళ్ల రాజేష్ కుమార్, 26 సం., తొగటవీధి, ధర్మవరం, శ్రీసత్యసాయి జిల్లా 8) కట్టుబడి మురళి, 30 సం., పార్థసారథి నగర్, ధర్మవరం, శ్రీసత్యసాయి జిల్లా 9) వన్నం తేజ స్వరూప్ , వయస్సు 19 సం., ఉమానగర్, అనంతపురం 10) వెంకటేష్, వయస్సు 24 సం., నీరుగంటి వీధి, అనంతపురం. ప్రస్తుతం అరెస్టయిన 10 మందిలో తాడిపత్రి సయ్యద్ మహమ్మద్ నవాజ్ ముఖ్యుడు. ఇతను గంజాయి విక్రేత. మహరాష్ట్రలోని సోలాపూర్, కురువాడి రైల్వే స్టేషన్ల పరిసరాలలో కొనుగోలు చేయడం... అక్కడి నుండీ రైళ్లలో అక్రమంగా తరలించి అనంతపురం, శివారు ప్రాంతాలలో గంజాయి సేవకులు, వ్యసనపరులైన విద్యార్థులకు అధిక ధరలతో విక్రయించేవాడు. ఈక్రమంలో మిగితా 09 మంది నిందితులు కూడా ఇతనికి పరిచయమయ్యారు. ఇలా... కొన్నాళ్లు గడిచాక ఈ తొమ్మిది మంది కూడా వినియోగదారుల నుండీ విక్రేతలుగా మారారు. ఈ 10 మంది ముఠాలో వెంకటేష్ పై ఇదివరకే అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో గంజాయి కేసు ఉంది.



అందరూ ముఠాగా ఏర్పడి విక్రయాలు సాగించి,ఈ 10 మంది కూడా గంజాయి ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ముగ్గురు సరుకు తీసుకురావడం... ఆ సరుకును భాగాలుగా చేసుకుని అనంతపురం నగర శివారు ప్రదేశాలలో విక్రయించేవారు. ఇలా... ఎవరి లాభం వారిది. మహరాష్ట్రలోని సోలాపూర్, కురువాడి రైల్వే స్టేషన్ల పరిసరాలలో కిలో గంజాయి రూ 15 వేలుకు కొనుగోలు చేస్తారు. ఇక్కడికి అక్రమంగా తీసుకొచ్చాక 06 గ్రాముల పొట్లాలుగా ప్యాక్ చేసుకుని ఒక్కోటి రూ 500 ప్రకారం విక్రయిస్తున్నారు. కిలో గంజాయిని రూ . 83,000/- అమ్ముకుంటున్నట్లు విచారణలో వెల్లడయ్యింది బుక్కరాయ సముద్రం సి.ఐ కరుణాకర్, ఇన్చార్జ్ సి.ఐ హేమంత్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజశేఖర్ రెడ్డిలకు రాబడిన పక్కా సమాచారంతో ఈ ముఠాను అరెస్టు చేసి 4,270 గ్రాముల గంజాయి, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవించినట్లు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా ఈ ముఠా సరఫరా చేస్తున్న గంజాయితో పాటు సేవించేందుకు ఖాళీ ఓసిలు మరియు మౌత్ ఫ్రెషనర్స్ మరియు కళ్లు ఎర్రబడకుండా ఉండేందుకు ఐ డ్రాప్స్ ను సీజ్ చేశారు.ఈ ముఠాలోని మైనర్ ను సి డబ్ల్యు సి,ముందు హాజరు పరచనున్నారు. మత్తుపదార్థాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి జిల్లా ఎస్పీ తెలియజేసారు. గంజాయి, తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని... క్షణకాలం ఆనందం కోసం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని ఎవరైనా అమాయక ప్రజలు, యువకులు, విద్యార్థుల జీవితాలను చీకటిమయం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు, ప్రజల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను పోలీసులు చేపట్టారు. అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు పై సమాచారం ఉంటే వెంటనే ఈగల్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1972 కు లేదా స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112 కు తెలియజేయాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

# రూ. 12.14 లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలు, 27 గ్రాముల బంగారు స్వాధీనం

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసిన కసాపురం పోలీసులు

వీరిలో ఒకరు పాత నేరస్తుడు కూడా... ప్రస్తుతం మొత్తం 08 కేసులు ఛేదింపు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఈ వివరాలను మీడియాకు వివరాలు వెల్లడించిన గుంతకల్లు డీఎస్పీ

గుంతకల్లు, (కదిలించే వార్త) డిసెంబర్ 26: క్రైమ్,

**అరెస్టు వివరాలు :**

1) . రఘు, వయస్సు 29 , మస్తాన్ పేట, గుంతకల్లు పట్టణం

ఇతను వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ . తాగుడు, తదితర వ్యసనాలు ఇతనికున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్ పని వల్ల వచ్చే సంపాదన చెడు వ్యసనాలకు ఏమాత్రం సరిపడేది కాదు. ఆయాచితంగా సంపాదించాలని పథకం పన్నుకుని తనకు పరిచయం ఉన్న ఈ కేసులో రెండవ నిందితుడైన మస్తాన్ ను కలుపుకుని ద్విచక్ర వాహనాలు ప్రారంభించాడు. ఇళ్ల ముందు పార్క్ చేసినవి, దేవాలయాల వద్ద నిలిపిన వాహనాలను టార్గెట్ చేసుకుని ఇద్దరు చోరీలకు పాల్పడ్డారు.




గత కొన్నాళ్లుగా గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్ మరియు కసాపురం పోలీసు స్టేషన్ల పరిధుల్లో రాత్రిళ్లు దొంగతనాలు చేశారు. అంతేకాకుండా... కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో టూవీలర్ ఎత్తుకెళ్లారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు టూవీలర్ల చోరులపై కసాపురం పోలీసులు నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ఆయన సిబ్బంది బృందంగా వెళ్లి గుంతకల్లులోని శ్రీ శంకరానంద డిగ్రీ కాలేజి వెనుక వైపున ఇతనిని అరెస్ట్ చేశారు. ఇతని నుండీ 14 టూవీలర్లను రికవరీ చేశారు.

**2) షేక్ మస్తాన్ వలి, వయస్సు 28 వై ఆర్ ఎస్, ఉమా మహేశ్వర్ నగర్, గుంతకల్లు పట్టణం**

ఇతను వృత్తిరీత్యా మెకానిక్. ఇతనికి ఇద్దరు భార్యలు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు దొంగగా అవతారమెత్తి రఘుతో కలిసి టూవీలర్ల దొంగతనాలు చేశాడు. గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్, కసాపురం పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఇద్దరు కలిసి రాత్రిళ్లు దొంగతనాలు చేశారు. అంతేకాకుండా... కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో టూవీలర్ ఎత్తుకెళ్లారు. ఇటీవలే కసాపురం అరెస్టు చేసిన ఇతని సోదరుడు షేక్షావలితో కలిసి హౌస్ బ్రేకింగులు చేశాడు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు టూవీలర్ల చోరులు మరియు రాత్రిపూట హౌస్ బ్రేకింగులపై కసాపురం పోలీసులు నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ఆయన సిబ్బంది బృందంగా వెళ్లి కసాపురంలో ఇతనిని అరెస్టు చేసి టూవీలర్, 27 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఇతడు పాల్పడిన ఆరు దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు.

**జిల్లా ఎస్పీ అభినందన :**



ఒకవైపు టూవీలర్ చోరీలు... ఇంకోవైపు హౌస్ బ్రేకింగ్ లకు పాల్పడిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకున్న గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ సుంకన్న, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్ కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వర్ రావ్, భూపతి, అంజి, నూర్ మహమ్మద్ మరియు మిగతా సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్ దే.

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

అమరావతి,(కదిలించే వార్త) డిసెంబర్ 27 : జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో..? దమ్ముంటే చర్చకు రావాలని జగన్ కు సవాల్ విసిరారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను మంత్రి నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి మండిపడ్డారు.

**-5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు...**

ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని మంత్రి సవిత మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.



**-నిజంగా జగన్ తుగ్లకే...**

జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు. జగన్ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు.

**-ఆ 11 మందికి కనిపించడం లేదు...**

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని మంత్రి సవిత తెలిపారు. బాధ్యతలు చేపట్టగానే సీఎం చంద్రబాబునాయుడు 5 ఫైళ్లపై తొలి సంతకాలు చేశారన్నారు. 16,437 పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆస్తులను కొట్టేయడానికి జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుచేశామన్నారు. ఛిద్రమైన రహదారులను బాగు చేస్తున్నామన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో రాబోయే సంక్రాంతి నాటికి పల్లెల్లో రోడ్లన్నీ నిర్మిస్తున్నామన్నారు. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని, అది చూసి ఓర్వలేక జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని, వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలకు మాత్రం కనిపించడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు.

# నో బెనిఫిట్!

### ఇకపై సినిమా బెనిఫిట్ షోలకు అనుమతించం

### నాకు ఎవరిపైనా ఇష్టాయిష్టాల్లేవ్

### సీఎంగా చట్టాన్ని అమలు చేస్తా సీఎం రేవంత్

అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా.. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం.. పద్ధతిగా ఉండండి సీఎం పేరు చెప్పనందుకే కేసు అని ప్రచారం చేస్తారా?.. ఎప్పుడో ఆ స్థాయి దాటాం.. మీరెందుకు ఖండించలే? బౌన్సర్లు పోలీసులను అడ్డుకుంటే వారితోపాటు సెలబ్రిటీలపైనా కేసులు.. అభిమానులనూ మీరే నియంత్రించాలి సామాజిక బాధ్యతను సినీ పరిశ్రమ గుర్తుపెట్టుకోవాలి.. డ్రగ్స్, గంజాయి నిరోధానికి ప్రచారం చేయాలి పర్యావరణం, ఆలయ పర్యాటక ప్రచార బాధ్యతా మీదే.. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం టాలీవుడ్ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి.. గురుకులాలకు సినీపరిశ్రమ నుంచి సెస్ వసూలు యోచన: భట్టి హైదరాబాద్, ఇకపై సినిమా బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని.. అసెంబ్లీలో ఈమేరకు తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినీ పెద్దలకు తేల్చిచెప్పారు. అయితే.. చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని, పరిశ్రమ కూడా సామాజిక బాధ్యత నిర్వర్తించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అల్లు అర్జున్ కేసు విషయాన్ని ప్రస్తావించిన సీఎం.. బన్నీ తన పేరును మర్చిపోవడం వల్ల కేసు పెట్టారంటూ తప్పుడు ప్రచారం చేశారని, తాను ఆ స్థాయిని ఎప్పుడో దాటివచ్చేశానని పేర్కొన్నారు. 'ఆ తప్పుడు ప్రచారాన్ని మీరెందుకు ఖండించలేదు?' అని ఇండస్ట్రీ పెద్దలను రేవంత్ సూటిగా ప్రశ్నించినట్టు తెలిసింది. పరిశ్రమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేస్తున్నామని.. పరిశ్రమ తరఫున కూడా ఒక కమిటీని ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. గురువారం హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో పలువురు సినిమా ప్రముఖులు సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర డీజీపీ జితేందర్ ఉన్నారు. పరిశ్రమ సమస్యలతోపాటు పలు అంశాలపై సినీ ప్రముఖులు తమ అభిప్రాయాలను రేవంత్‌కు తెలిపారు. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి.. తమ ప్రభుత్వం పరిశ్రమకు ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సినిమా స్టూడియోలకు స్థలాలు, పరిశ్రమవారికి నివాస స్థలాలు, ఫిల్మ్‌నగర్, చిత్రపురి కాలనీ, కార్మికులకు ఇండ్లు, ఇతర సౌకర్యాలను గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలే అందించాయని గుర్తుచేశారు. అదే సహకారాన్ని, ఆ వారసత్వాన్ని తాము కూడా కొనసాగిస్తామని భరోసానిచ్చారు. తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నామని, పరిశ్రమ బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలు ఎంత ముఖ్యమో.. సినీ రంగం కూడా ప్రభుత్వానికి అంతే ముఖ్యమని తెలిపారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి 'గద్దర్' పేరిట అవార్డులను ఇచ్చేలా కొత్త ఒరవడిని తీసుకొచ్చామని.. ప్రభుత్వానికి, పరిశ్రమకు అనుసంధానకర్తగా ఉండేందుకు దిల్‌రాజును ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించామని గుర్తుచేశారు. దేశంలోని కాస్మోపాలిటన్ నగరాల్లో హైదరాబాద్ ఉత్తమమైనదని.. ఇక నుంచి హాలీవుడ్, బాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌కు వచ్చేలా చర్యలు చేపడుతామని చెప్పారు. ఇందుకోసం త్వరలో హైదరాబాద్‌లో పెద్ద సదస్సు ఏర్పాటుచేసి ఇతర సినిమా పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయాలని.. గంజాయి, డ్రగ్స్ నిరోధంతో పాటు సామాజిక అంశాలపైనా సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలని సూచించారు. "సినిమా వాళ్లు ఫంక్షన్లు చేసుకోవచ్చు మాకు ఏమీ అభ్యంతరం లేదు, అన్ని అనుమతులూ ఇస్తాం. కానీ అభిమానులను నియంత్రించే వ్యవహారాన్ని నిర్వాహకులు, సెలబ్రిటీలే చూసుకోవాలి. బౌన్సర్లు పోలీసు అధికారులనే అడ్డుకుంటున్నారు. దానిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. అలా అడ్డుకుంటే బౌన్సర్లతో పాటు.. సెలబ్రిటీలపైనా కేసులు పెడతాం'' అని కూడా సీఎం అన్నట్టు సమాచారం.

#### అది నా బాధ్యత

సినీ పరిశ్రమ అభివృద్ధికి మొదటి తరంలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్), మర్రి చెన్నారెడ్డి, రెండో తరంలో చంద్రబాబు, వైఎస్ సహకరించారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు మూడో తరంలో ఉన్న తమ ప్రభుత్వం కూడా అదే సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సినీ కార్మికుల సంక్షేమానికి ప్రభాకర్‌రెడ్డి చేసిన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో చిరంజీవి కష్టపడి కిందిస్థాయి నుంచి ఎదుగుతూ మెగాస్టార్ స్థాయికి చేరారని, తాను కూడా కిందిస్థాయి నుంచి సీఎం స్థాయి వరకు ఎదిగానని అన్నారు. ఎవరి లక్ష్యాలు, గమ్యాలు వారికి ఉన్నాయు కాబట్టే ఇక్కడవరకు చేరుకోగలిగామని, ఎవరి స్టైల్ వారికి ఉంటుందని వ్యాఖ్యానించారు. సినిమా వారికి రాజకీయాలతో సంబంధంలేదని, ఆ సంగతి తాము చూసుకుంటామని సీఎం ఒక దశలో కొంత ఘాటుగా చెప్పినట్టు తెలిసింది. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలుచేయాల్సిన బాధ్యత తనపై ఉందని.. అందరినీ సమానంగా చూడడమే తప్ప, ఎవరిపైనా తనకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు లేవని ఈ భేటీలో ఆయన స్పష్టం చేశారు. ఒక్క తెలుగుకే పరిమితం కాకుండా అన్ని భాషల సినిమాల నిర్మాణానికీ ఇక్కడ అవకాశం ఉండేలా అందరం కలిసి అభివృద్ధి చేద్దామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో, ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సినీ పరిశ్రమకు పిలుపునిచ్చారు.

#### ఆ ప్రచారానికి ఆస్కారం ఇవ్వొద్దు

అల్లు అర్జున్, రామ్‌చరణ్, రానా చిన్నప్పటి నుంచి తనకు తెలుసని.. ఇప్పుడు సూపర్‌స్టార్లుగా ఎదిగిన ఆ ముగ్గుర్నీ చూస్తుంటే సంతోషంతోపాటు గర్వంగా కూడా ఉందని సీఎం పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 8 సినిమాలకు ప్రత్యేక జీవోలు ఇచ్చిందని, 'పుష్ప' సినిమాకు పోలీసు భద్రత ఇచ్చామని గుర్తుచేశారు. అయినా.. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యదూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోందని.. అలాంటి ప్రచారానికి ఆస్కారం ఇవ్వొద్దని సూచించారు. ఇలాంటి ప్రచారం వల్ల ప్రభుత్వానికంటే పరిశ్రమకే ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా.. సినిమాలకు పెద్దగా లాభాలు లేకపోయినా నిర్మాతలు ఇండస్ట్రీపై ప్రేమతో చిత్రాలు తీస్తున్నారని, రాష్ట్రంలో 300కు పైగా సింగిల్ థియేటర్లు మూతపడ్డాయని సినీ ప్రముఖులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సమీకృత గురుకులాలకు

## పరిశ్రమ నుంచి సెస్: డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు సినీ పరిశ్రమ నుంచి కొంత సుంకాన్ని తీసుకోవాలనే యోచనలో ఉన్నామని, ఇందుకు పరిశ్రమ సహకరించాలని.. ఈ సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే, డ్రగ్స్, గంజాయి వంటి వాటిపై పరిశ్రమ ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం 'రైజింగ్ తెలంగాణ' నినాదంతో ముందుకెళ్తోందన్న భట్టి.. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటుచేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సినీపరిశ్రమకు ఏదైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనేనని.. ఆ కోవలోనే తమ ప్రభుత్వం కూడా సహకరిస్తుందని తెలిపారు.

#### సినిమాటోగ్రఫీ వద్దు అన్నా: మంత్రి కోమటిరెడ్డి

ప్రభుత్వం సినీ పరిశ్రమను అభివృద్ధి చేసే ఉద్దేశంతోనే ఉందని.. వేరే ఉద్దేశాలేవీ లేవని ఈ భేటీలో పాల్గొన్న సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా తనకు ఆర్ అండ్ బీతో పాటు సినిమాటోగ్రఫీ శాఖను ఇస్తున్నట్టు సీఎం రేవంత్ చెప్పినప్పుడు.. తనకు సినిమాటోగ్రఫీ వద్దని చెప్పానని, వీలైతే క్రీడల శాఖను ఇవ్వాలని కోరాన ని.. కానీ అది సాధ్యపడలేదని చెప్పి సమావేశంలో ఆయన నవ్వులు పూయించారు.

#### తేడా వస్తే కేసులే: డీజీపీ జితేందర్

సినిమా వాళ్లు నిర్వహించుకునే ఫంక్షన్లకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని ఈ సమావేశంలో పాల్గొన్న డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. అయితే బౌన్సర్ల సంస్కృతి సరైంది కాదని అయన అభిప్రాయపడ్డారు. ఒక్కోసారి బౌన్సర్లు పోలీసులను కూడా నిలువరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తేడా వస్తే బౌన్సర్లపైనే కాక నిర్వాహకులపైనా కేసులు, చర్యలు ఉంటాయని డీజీపీ హెచ్చరించారు.

#### పెద్ద మనసు చేసుకోవాలి

వేల కోట్ల రూపాయలు వెచ్చించి సినిమాలు తీస్తున్నారు.. కాబట్టి, పెద్ద సినిమాల విషయంలో మీరు కొంచెం పెద్ద మనసు చేసుకోవాలి. మొదటి వారం కొంచెం వెసులుబాటు కల్పించాలి. సంధ్య థియేటర్ దగ్గర చోటుచేసుకున్న ఘటన ఎంతగానో కలచివేసింది.

– మురళీమోహన్, నిర్మాత

మళ్లీ జరగకుండా చూసుకుంటాం

'పుష్ప–2' విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర అనుకోని ఘటన జరిగింది. అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. సినిమాలకు హైదరాబాద్ వాతావరణం బాగుంటుంది. ముంబై నుంచి కూడా ఇక్కడకు వస్తున్నారు. దీన్ని మరింత బలోపేతం చేసేలా చూస్తాం.

– అల్లు అరవింద్, నిర్మాత

స్టూడియోల్లో పెద్దగా లాభాలు లేవు

నిర్మాతలు బాగుంటేనే మేం బాగుంటాం. స్టూడియోల్లో పెద్దగా లాభాలు రావట్లేదు. అక్కినేని నాగేశ్వరరావు హయాంలో ఇక్కడ స్టూడియోలు ఏర్పాటయ్యాయి. ఇప్పుడు ప్రపంచ సినిమా రంగానికి హైదరాబాద్ రాజధాని కావాలనేదే మా కోరిక.

– నాగార్జున, నటుడు

బాలల చిత్రోత్సవం నిర్వహించాలి

తెలంగాణలో సినిమా చిత్రీకరణకు అవకాశాలు బాగున్నాయి. గత సీఎంలందరూ పరిశ్రమను బాగా చూసుకున్నారు. ప్రస్తుత సర్కారూ మాకు ప్రోత్సాహాన్నిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏటా బాలల చిత్రోత్సవాన్ని నిర్వహించాలని కోరుతున్నాం.

– రాఘవేంద్రరావు, దర్శకుడు

అమెజాన్, నెట్‌ఫ్లిక్స్‌కు కేరాఫ్‌గా మారాలి

సినీపరిశ్రమ.. రాజకీయాలకు చాలా దూరంగా ఉంటోంది. గత ప్రభుత్వాల సహాయంతోనే అప్పట్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చింది. హైదరాబాద్‌ను అంతర్జాతీయస్థాయిలో చిత్రాలకు గమ్యస్థానంగా చేయాలన్నదే మా లక్ష్యం. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ లాంటి చాలా ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ చిరునామాగా మారాలి.

**- డి.సురేషబాబు, నిర్మాత**

మరింత బలోపేతం అవుతాం..

మాజీసీఎం మర్రి చెన్నారెడ్డి సహా ఆ సమయంలో ఎంతో మంది అందించిన సహకారం వలనే చెన్నై నుంచి సినీ ఇండస్ట్రీ హైదరాబాద్‌కు వచ్చింది. ఇక్కడ అవకాశాలు బాగున్నాయి. బాలీవుడ్ వాళ్లు కూడా వస్తున్నారు. పరిశ్రమను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకెళ్తాం.

# ఈ ఏడాది జల వనరులు అటూ ఇటు

### వైఫల్యాలస్థానే పనులవైపు అడుగులు

### కేంద్రం సాయం.. రాష్ట్రం సంకల్పం

### పోలవరం పూర్తికి ప్రత్యేక కార్యాచరణ

### ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి

### పశ్చిమకు నీటిపారుదల మంత్రిత్వ శాఖ

### నిమ్మలకు అవకాశం.. పశ్చిమకు రూ.8 కోట్లు..

### ముంపు నివారణకు చర్యలు .



మరో ఐదు రోజుల్లో 2024 సంవత్సరం వెళ్లిపోతోంది. 2025 వస్తున్న వేళ.. ఈ ఏడాది చోటు చేసుకున్న చీకటి వెలుగులను సమీక్షించుకుందాం. నీటిపారుదల శాఖ పనితీరును తెలుసు కుందాం. ఐదేళ్లపాటు పడకేసిన ప్రాజెక్టులకు ఆరు నెలల నుంచి మోక్షం వచ్చింది. వైసీపీ పాలనలో పోలవరం దగ్గర నుంచి డెల్టా ఆధునికీకరణ వరకు అన్నింటికీ గండాలే. వీటి పనులకు నిధులు కేటాయించినట్టే కేటాయించి చివరకు విడుదల కాకుండా నాటకాలాడి రైతులను మోసం చేశారు. ఆ నిర్లక్ష్యం స్థానంలో కూటమి ప్రభుత్వం ఎక్కడికక్కడ నిధులు, పనులు సమకూ ర్చింది. పోలవరాన్ని వచ్చే రెండున్న రేళ్లలో పూర్తి చేసేందుకు పనులకు అత్యవసర కార్యాచరణ ప్రకటించింది. డెల్టాలో కాల్వల పూడిక తీతకు ఎనిమిది కోట్లు విడుదల చేసింది. పశ్చిమకు నీటిపారుదల మంత్రిత్వ శాఖను కేటాయించడం ఇదే తొలిసారి. ఆ బాధ్యతను పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకు అప్పగించారు. ఈ ఏడాది ఇవే జలవనరుల శాఖలో అతి ముఖ్య చర్యలు. ఈ ఏడాది జల వనరుల శాఖలో చీకటి వెలుగులున్నాయి. తొలి ఆరు నెలల్లో అధికారంలో ఉన్న వైసీపీ అప్పటివరకు పోలవరం ప్రాజెక్టును పడకేసేలా చేసింది. కేవలం ప్రాజెక్టు పనుల్లో ఇంతకుముందు టీడీపీ ప్రభుత్వం 72 శాతం పూర్తి చేయగా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 3.1 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఈ వ్యత్యాసాన్ని గమనిస్తే ఏ ప్రభుత్వంలో ఎంత పని జరిగింది ఇట్టే తెలుస్తుంది. దీనికితోడు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలులోను జగన్ ప్రభుత్వం చూసీచూడనట్టుగా వదిలేసింది. ఒకప్పుడు పోలవరం ప్రాజెక్టు పురోగతి ఎలా ఉందనే విష యాన్ని పక్కన పెట్టి కేవలం టీడీపీపై కక్ష పూరితంగానే అన్నట్టుగా వ్యవహరించింది. కుడికాల్వకు కనెక్ట్‌య్యేలా నిర్మిస్తున్న జంట గుహలు కుప్పకూలినా దిక్కుదివాణం లేదు. ఆఖరుకి ప్రధాన డ్యాం నిర్మాణానికి అడ్డంకిగా డయా ఫ్రంవాల్ మారడానికి ఆనాటి ప్రభుత్వమే కారణ భూత మైంది. 2022లో డయాఫ్రంవాల్ గోదావరి వరదలతో దెబ్బ తింది. కనీసం నిపుణులతో చర్చించి ప్రత్యా మ్నాయం ఏం చేయాలనే దానిపైన సరైన నిర్ణయం తీసుకో లేకపోయింది. జల విద్యుత్ కేంద్రం పనులు ముందుకు వెళ్ళక సాగిల పడ్డాయి. కనీసం కేంద్రాన్ని ఒప్పించి సంతృప్తికర నిధులు రప్పించారా అంటే దానిలోనూ విఫలమే. ఆర్‌అండ్‌ఆర్ పనుల్లోను ఇదే నిర్లక్ష్యం. నిర్వాసిత కుటుంబానికి రూ.ఐదు న్నర లక్షలకు బదులుగా రూ.పది లక్షలు వ్యక్తిగత పరిహారం మంజూరు చేస్తామంటూ ఎన్నికల హామీలు ఇచ్చి అధి కారంలోకి వచ్చిన తర్వాత దీనిని గాలిలో కలిపారు. ఎన్నికలకు ముందు ఓట్లను దండుకునేందుకు కేవ లం కొంతమందికి మాత్రమే వ్యక్తిగత పరిహా రం వారి ఖాతాల్లో జమ చేశారు. పునరావాస కాలనీల్లో కనీస సౌకర్యాల కల్పనలోనూ వైసీపీ నిర్లక్ష్యం అంతాఇంతా కాదు. అతి ముఖ్యమైన మెట్టకు సాగు, తాగునీరు అందించే పథకాలను గోదారిలో కలిపినట్టుగా వ్యవహరించింది. కనీసం డెల్టా ఆధునికరణ పనులకు దిక్కులేకుండా పోయింది. ఏ బడ్జెట్‌లోనూ తగినన్ని కేటాయింపులు ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వ హయాం అంతా జల వనరుల విభాగంలో అంతా నగుబాటగానే సాగింది.

#### కూటమిలో ప్రాజెక్టులు దీటుగా..

వైసీపీ పాలనలో ఏదైతే వైఫల్యాలను మూటకట్టుకుందో తాజాగా ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్వల్పకాలంలోనే విజయాల వైపు దూసుకెళ్తుంది. పోలవరం ప్రాజెక్టుకు జవసత్వాలు తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి సోమవారం పోలవరంగా స్ఫూర్తి కొన సాగిస్తూ అధికార పగ్గాలు చేపట్టిన ఆరు నెలల్లోపే రెండు సార్లు ప్రాజెక్టును సందర్శించి పనులను పర్యవేక్షించి నిపుణులతో, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఆ మేరకు కేంద్రానికి నివేదించారు. తగినన్ని నిధులు కోసం అభ్యర్థించే తడవుగా రూ.12,800 కోట్లు తక్షణ పనుల కోసం మొదటి దఫాగా కేంద్రం విడుదల చేసింది. కాలయాపన జరగకుండా నిపుణుల సలహాలు తీసుకుంటూనే పనుల పూర్తికి కాంటాక్టు ఏజెన్సీని అప్రమత్తం చేసి ఇంజనీర్లకు ఆ మేరకు బాధ్యతలు అప్పగించారు. వైసీ పీ హయాంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ రెండోసారి నిర్మాణానికి సమా యత్తమయ్యారు. వైసీపీ పాలనలో పోలవరంను నిర్లక్ష్యం చేసిన పాపానికి దాదాపు 15 వేల కోట్ల నష్టం వాటిల్లినట్టుగా తాజాగా పోలవరానికి వచ్చిన సీఎం చంద్రబాబు ప్రకటించారు. పనిలో పనిగా వచ్చే ఏడాదిలోపే డయాఫ్రంవాల్ నిర్మాణం, సమాంతరంగా ప్రధాన డ్యాం (ఈసీఆర్‌ఎఫ్) నిర్మాణానికి నిపుణులు ఓకే చేసినట్టుగా తీపి కబురు అందించారు. ఫలితంగా పనుల్లో జాప్యం లేకుండా తొలుత డయాఫ్రంవాల్ నిర్మాణంతో సహా కుడి, ఎడమ కాల్వల కనెక్టవిటీల కోసం 2026 వరకు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రకటించారు. ఒక ప్రధాన డ్యాం నిర్మాణంలో పనుల పూర్తికి ఈ తరహా కార్యాచరణ ప్రకటిం చడం ఇదే ప్ర?థమం. పోలవరం ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లో పూర్తికే కంకణం కట్టుకోవడం రైతువర్గాలకు ఓ వరంగా చెప్ప వచ్చు. పశ్చిమ డెల్టాకు ఈ ఏడాది కలసి వచ్చింది. అధిక వర్షాలకు పంట పొలాలు ముంపుబారిన పడ్డాయి. డ్రెయిన్లు పూడుకుపోయాయి. పూడిక తీయడానికి ఆగమేఘాలపై నిధు లు కేటాయించారు. సుమారు రూ.8 కోట్లు మంజూరు చేశారు. గుర్రపు డెక్క, తూడు తొలగించారు. పూడిక తీయించారు.

#### ఎత్తిపోతలకు ఇక మోక్షమే..

మెట్ట ప్రాంతానికి సాగు, తాగునీరు ఇవ్వడానికి ఉద్దేశించిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఐదేళ్ల పాటు వదిలేశారు. బడ్జెట్‌లో కేటాయింపులు ఇచ్చి కాగి తాల మీద లెక్కలు చూపించారు. తాడిపూడి నుంచి ఉమ్మడి కృష్ణా జిల్లా వరకు గోదావరి జలాల తరలింపుకు వీలుగా టీడీపీ హయాంలో రూ.4,890 కోట్ల వ్యయంతో అప్పట్లో ప్రతిపాదనలు ఆమోదించారు. కాని గత ఐదేళ్లు ఇవేమీ వైసీపీ ప్రభుత్వానికి పట్ట లేదు. కనీసం రిజర్వాయర్ల నిర్మాణానికి అధి కారులు సమీక్షించలేక పో యారు. కూటమి ప్రభుత్వం వీటిపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. చింతలపూడి ఎత్తి పోతల పథకాన్ని రెండు దశలుగా విభజించి మొదటి దశను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు 2 వేల 800 కోట్లు కేటాయించేందుకు ముందుకొచ్చింది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ మేరకు కేటా యింపులు చేసింది. జల్లేరు వద్ద జలాశయం నిర్మాణం పూర్తి చేసి తొలిదశలో పూర్తిస్థాయి నీరందించాలన్న సంకల్పానికి వచ్చారు. ఎర్రకాల్వ జలాశయం పరిధిలో కుడికాల్వ ఆధునికీకరణకు ఊత మిచ్చింది. తమ్మిలేరు జలాశయం అభివృద్ధి పను లకు ఓకే చేసింది. గతంలో నీరు%–%చెట్టు పథకం కింద ఇవ్వాల్సిన బకాయిలను తీర్చేం దుకు ప్రయత్నించింది. ఏడాది చివర్లో రైతులకు ఊత మిచ్చేలా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి..

# ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే.




శ్రీనివాసులు,... వెంకటశివుడు యాదవ్

-తాను పెంచిన విద్యుత్ చార్జీలపై

తానే ధర్నాకు పిలుపునిచ్చారు.

-సీఎంగా జగన్ చేసిన పాపాలే

ప్రజలకు శాపాలుగా మారాయి

-జగన్ హయాంలోనే ఏపీ

జెన్కో సర్వనాశనం అయ్యింది

-రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని

జగన్ రెడ్డి ఈఆర్సీని ఆదేశించారు.

-నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి

ప్రభుత్వం పై దొంగ ఆరోపణలు చేస్తున్నారు

-ప్రజలు జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి

-ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ

అనంతపురం(**కదిలించే వార్త**) **డిసెంబర్ 27 :** తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటి, జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని చరిత్రలో తుగ్లక్ సిఎంగా నిలిచారని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో కలిసి ఆనంతపురములోని జిల్లా పార్టీ కార్యాలయంలో పాల్గొన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోయేనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ విద్యుత్ లోటును సృష్టించాడు. ముఖ్యంగా పిపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను మన రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేసిన ఘనత మన తుగ్లక్ జగన్ కే దక్కుతుంది. కరెంట్ యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని వెంకటశివుడు యాదవ్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారన్న విషయాన్ని వెంకటశివుడు యాదవ్ గుర్తు చేశారు. వైసీపీ అధికారంలో ఉండగా ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ట్రూ అప్ చార్జీల పెంపును ఆమోదం ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపుపై ఇప్పుడు అదే పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చేష్టలేనని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ప్రచార కార్యదర్శి కూచి హరి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంజే నాగరాజు పాల్గొన్నారు.

# భూముల ధరల పెంపు వాయిదా



### పునరాలోచనలో ప్రభుత్వం

### జనవరి 1 నుంచి పెంపు లేనట్టే!

### ఈనెల 30న కీలక సమావేశం

### అన్నీ చర్చించాకే నిర్ణయం: మంత్రి అనగాని

అమరావతి, : రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న నిర్ణయంపై సర్కారు పునరాలోచనలో పడింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరలను పెంచాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసింది. అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లలో అనేకసార్లు భూముల మార్కెట్ ధరలను పెంచారు. దీని వల్ల ప్రజలు, సామాన్యులపై ఎనలేని భారం పడింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకునేందుకు మార్కెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై అధికారులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల ఇతిబాధలు పట్టించుకోకుండా ఆదాయం పెంపే లక్ష్యంగా ఏకంగా ఏటా 14వేల కోట్ల రెవెన్యూ చూపించేలా ప్రతిపాదనలు చేశారు. దీనిపై ఆర్థికశాఖ గంపెడాశలు పెట్టుకుంది. ఇది అమలైతే ఒక్క రిజిస్ట్రేషన్ల ద్వారానే ఏటా 14వేల కోట్ల ఆదాయం వస్తుందని, కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచేందుకు అనుమతించాలని ఆర్థికశాఖ, రెవెన్యూశాఖల అధికారులు ముఖ్యమంత్రి వద్ద పట్టుబట్టారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2025 జనవరి 1 నుంచే భూముల మార్కెట్ ధరలు పెంచాలని తొలుత నిర్ణయించింది. దీనిపై ప్రజల్లో కొంత ఆందోళన, అలజడి నెలకొన్నాయి. భూముల ధరలు పెంచొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలూ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుందామని, జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదావేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 30న మంగళగిరిలోని సీసీఎల్‌ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం జరగనుంది. అదేరోజు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి అనగాని 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. 'మాది ప్రజా ప్రభుత్వం. వారికి కష్టం కలిగేలా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న అంశంపై మరోసారి అధికారులతో చర్చించాలనుకున్నాం. రెవెన్యూ సదస్సులో రెండో సెషన్ తర్వాత రిజిస్ట్రేషన్ ఐజీలతో సమావేశం నిర్వహించి తాజా పరిస్థితిపై వారిచ్చే నివేదికలపై చర్చిస్తాం. ఆ త ర్వాత సీఎంకు నివేదిస్తాం' అని అనగాని స్పష్టం చేశారు. ఇప్పటికే నిఘా విభాగం కూడా ఈ అంశంపై నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. 'రాష్ట్రంలో ఒకవైపు రెవెన్యూ సదస్సులు గ్రామగ్రామాన జరుగుతున్నాయి. ప్రభుత్వం తమ సమస్యలు తీరుస్తుందన్న నమ్మకంతో ప్రజలు భారీగా తరలివచ్చి సదస్సుల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తున్నారు. ఈ తరుణంలో భూముల మార్కెట్ ధర లు పెంచడం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది' అని నిఘా విభాగం ప్రభుత్వానికి సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

